

2లో

## అట్టహాసంగా మంత్రి డోలా జన్మదిన వేడుకలు

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 05 గురువారం సంపుటి : 28 సంచిక : 285

### ఉచిత విద్యుత్ పై

# తప్పుడు ప్రచారం వద్దు



**- మంత్రి గొట్టిపాటి హితవు**

(అగ్ని ప్రతినిధి, అమరావతి)

ఉచిత విద్యుత్ విషయంలో కొందరు పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అలాంటి తప్పుడు ప్రచారం పై ఆయన అసహనం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మంత్రి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వంకట్టుబడి ఉందని స్పష్టం చేశారు. 200 యూనిట్ల వరకు ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు చెప్పారు. అర్హులైన ప్రతిఒక్కరూ దీన్ని వినియోగించు కోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ పథకాన్నిప్రవేశ పెట్టింది తెదేపా నే అని గుర్తుచేశారు. దీనిపై అసత్యప్రచారాలు నమ్మొద్దని కోరారు. కూటమి ప్రభుత్వంపై బురదచల్లేలా కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు.

### బియ్యం అమ్ముకుంటే

# రేషన్ కార్డు రద్దు



**- తహశీల్దార్ చిరంజీవి**

అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 04):

ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న రేషన్ బియ్యాన్ని అమ్ముకుంటే, రేషన్ కార్డు రద్దు చేస్తామని తహశీల్దార్ చిరంజీవి హెచ్చరించారు.

2లో

### బంగ్లాదేశ్ లో

# హిందువులకు రక్షణ కల్పించాలి





## - విశ్వ హిందూ పరిషత్ డిమాండ్

అగ్ని న్యూస్,మార్కాపురం(డిసెంబర్ 04) :

పొరుగునే ఉన్న బంగ్లాదేశ్లో మైనార్టీలైన హిందువులను చిత్రహింసలకు గురి చేస్తున్న సంఘటనల పట్ల హిందూ సంఘాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులను నిరసిస్తూ బుధవారం మార్కాపురం పట్టణంలో పలు హిందూ సంఘాల ప్రతినిధులు విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి, సబ్ కలెక్టర్ కు మెమోరాండం అందజేశారు. పట్టణం లోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానం నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించిన అనంతరం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా గౌరవ అధ్యక్షులు గోపాలుని హరిహరరావు, జిల్లా అధ్యక్షులు ఇమ్మడిశెట్టి చిన్న వీరారావులు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లోని హిందూ దేవాలయాల పైన, హిందూ దుకాణాల పైన, హిందూ కుటుంబాల పైన మెజార్టీ వర్గీయులైన ముస్లింలు దాడి చేయడాన్ని తీవ్రంగా

2లో

## విద్యుత్ షాక్ తగిలి యువకుడు మృతి



అగ్ని న్యూస్, కంభం (డిసెంబర్ 04) : కంభం పట్టణం రహమత్ నగర్లో ఎలక్ట్రిషియన్ కమల్ రాజ్ (24) అనే యువకుడు విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. ఓ శుభకార్యానికి సంబంధించి విద్యుత్ సరఫరా ఇస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు షాక్ కు గురయ్యాడు. వెంటనే యువకుడిని కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే కమల్ రాజ్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అట్టహాసంగా మంత్రి డోలా జన్మదిన వేడుకలు

మొదటి పేజి తరువాయి

(అగ్ని ప్రతినిధి, ఒంగోలు)

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా . బాల వీరాంజనేయ స్వామి జన్మదిన వేడుకలు కోలాహలంగా జరిగాయి. బుధవారం సాయంత్రం టంగుటూరు మండలంలోని తూర్పు నాయుడు పాలెంలోని తన నివాసంలో కార్యకర్తలు, నాయకులు మధ్య మంత్రి తన పుట్టినరోజు రోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు తెచ్చిన భారీ కేక్ ని కట్ చేశారు. అనంతరం భారీ గజమాలలు, శాలువాలతో మంత్రిని సత్కరించినకార్యకర్తలు, నేతలు, పలువురు అధికారులు పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.మంత్రికి శుభాకాంక్షలు తెలిపేందుకు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పోటెత్తడంతో మంత్రి నివాసం వద్ద సందడి వాతావరణం నెలకొంది.

## బియ్యం అమ్ముకుంటే రేషన్ కార్డు రద్దు


మొదటి పేజి తరువాయి

బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో రేషన్ కార్డు దారులను తీవ్రంగా హెచ్చరించారు. ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం కొనడమే కాదు, అమ్మడం కూడా తీవ్రమైన నేరమని రేషన్ కార్డ్ దారులను చిరంజీవి హెచ్చరించారు. పశ్చిమ ప్రకాశం ప్రాంతంలో అత్యధికంగా రేషన్ దందా జరుగుతుందని తెలిపారు.దీనిపై నిత్యం నిఘా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## బంగ్లాదేశ్ లో హిందువులకు రక్షణ కల్పించాలి

మొదటి పేజి తరువాయి

ఖండించారు భారత ప్రభుత్వం వెంటనే బంగ్లాదేశ్ పాలకులపై, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో మైనార్టీలకు హక్కులు కల్పిస్తూ రక్షణ కల్పిస్తుంటే బంగ్లాదేశ్లో మైనార్టీలను తీవ్రంగా అణిచి వేయడాన్ని ఆయన తప్పుపట్టారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు యక్కలి కోటేశ్వరరావు, నర్లా వెంకటరెడ్డి, బిజెపి నాయకులు పివి కృష్ణారావు, దేవిశెట్టి చంద్రశేఖర్, ఇస్కాన్ ప్రతినిధులు గాయం దశరథ రామిరెడ్డి, కిషోర్,హిందూ సంఘాల ప్రతినిధులు నారాయణ చార్యులు, అశోక్, మేడ ప్రసాదు,సురభి వెంకటేశ్వర్లు,రామకృష్ణ,అపర్ణ తదితరులు పాల్గొన్నారు.




## రూ. 50 వేలు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్



అగ్ని న్యూస్,గిద్దలూరు (డిసెంబర్ 04):

మండలం లోని ముండ్లపాడు గ్రామానికి చెందిన నున్నా సోమలింగం ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలుసుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఉదయం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి, నున్న వసుంధరకు 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. తమ పరిస్థితిని తెలుసుకుని తమకు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే కు, బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ముండ్లపాడు సర్పంచ్ కడియం శేషగిరి, రామచంద్రారెడ్డి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పోతే పోనీ మాకేంటి!సైలెంట్ ప్లీజ్!!



అగ్ని న్యూస్,గిద్దలూరు (డిసెంబర్ 04):

పట్టణం లోని క్లబ్ రోడ్డు సచివాలయ పరిధిలో పెద్ద కూరగాయల మార్కెట్ దగ్గర సూర్య స్కూల్ కి వెళ్లే దారిలో ప్రధాన పైపు లైన్ లీకేజ్ అయి గత వారం రోజుల నుంచి నీరు వృధాగా పోతున్న కూడా సంబంధించిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. గిద్దలూరు పట్టణంలో ప్రజలు తీవ్రమైన నీటి ఎద్దడి తో అల్లాడుతూ ఉంటే మరి కొన్ని ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా ప్రజలు నీటిని ఉపయోగించుకుంటున్నారు. కానీ ఈ విధంగా ప్రజలు నీటి కష్టాలు పడుతుంటే నీరు వృథా పోతుంటే అధికారులు పట్టించుకోకుండా ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# అకాల వర్షంతో రైతన్నకు కష్టం



అగ్ని న్యూస్,గిద్దలూరు (డిసెంబర్ 04):

నియోజకవర్గం లోని రాచర్ల మండలంలో అకాల వర్షానికి వరి పంట పూర్తిగ దెబ్బ తినడంతో రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకొని రైతులను ఆదుకోవాలని రైతన్నలు కోరుతున్నారు.

# ఎస్సై నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థుల కు అవగాహన సదస్సు



అగ్ని న్యూస్,కొమరోలు (డిసెంబర్ 04):

విద్యార్థులకు గుడ్,బ్యాడ్ టచ్, మాదక ద్రవ్యాల వలన జరిగే అనర్ధాలు, సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలపై ప్రకాశం జిల్లా పోలీసులు విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది శుక్రవారం పలు పాఠశాలు/కళాశాలల్లోని విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, లైంగిక వేధింపులు, మాదక ద్రవ్యాల వినియోగం వలన జరిగే అనార్ధాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలపై మరియు డయల్ 100/112 సేవల గురించి అవగాహన కల్పించారు. పిల్లలు స్మార్ట్ ఫోన్లలో సోషల్ మీడియావినియోగిస్తున్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కొమరోలు ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్ విద్యార్థులకు వివరించారు.




# వీరబద్రాపురం, బోయలపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్ 04):

మండలం లోని వీరభద్రాపురం, బోయలపల్లి గ్రామాలలోని గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులతో కలిసి సాగు చేస్తున్న కంది,బొప్పాయి , టమోటా, మిరప పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి,అనంతరం రైతు సేవ కేంద్రం వద్ద గ్రామసభ నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారి పి.ఆదిరెడ్డి మాట్లాడుతూ బోప్పాయి పంటలో ఆకు మచ్చ తెగులు సోకి క్రింది ఆకులు పండుబారి రాలిపోతున్నాయని ,దీని నివారణకు ప్రొపికొనజోల్ (టిల్ట్) 400 మి.లీ ఎకరానికి లేదా టెబుకొనజోల్ (ఫాలిక్యూర్) 400 మి లీ ఎకరానికి లేదా నాటివో 140 మి.లీ ఎకరానికి చొప్పున స్ప్రే చేయాలని. 5 రోజుల వ్యవధిలో ఈ మందులను మార్చి మార్చి వాడాలని రైతులకు సూచించారు. అలాగే మిరప పంటలో కుచ్చు ముడత ఎక్కువగా వస్తుందని రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాంప్లెక్స్ ఎరువుల రూపంలో భాస్వరం ఎక్కువగా వేయడం వల్ల ఇతర సూక్ష్మపోషకాలు మొక్కకు అందకుండా చేస్తుందని అందువలన కొత్తగా పుట్టే ఆకులు పూర్తిగా విప్పారకుండా ఈ కుచ్చు ముడత వస్తుందని, ఇది దోమ లేదా నల్లి వలన వచ్చే ముడత కాదని తెలిపారు. రైతులు ఈ ముడత దోమ వలన వచ్చిందని విపరీతంగా దోమకు సంబంధించిన మందులు వాడుతున్నారు కాని ఆ ముడత తగ్గదు. దీని నివారణకు కాల్షియం నైట్రేట్ 1 కేజీ మెగ్నీషియం సల్ఫేట్ 1 కేజీ మరియు బోరాన్ 0.5 కేజీ ఎకరానికి చొప్పున కలిపి స్ప్రే చేయాలని సూచించారు. ఇలా రెండు నుంచి మూడు సార్లు 5 రోజుల వ్యవధిలో స్ప్రే చేయాలి. భాస్వరం ఉండే ఎరువులు వేయకూడదు. అప్పుడు మాత్రమే ఈ కుచ్చు ముడతను నివారించుకోవచ్చు అని తెలిపారు.అలాగే మిరపకు ఇప్పుడు నుంచి నత్రజని మరియు పొటాష్ ఎరువులను మాత్రమే వేయాలని తెలిపారు. పూత పిందె రాలకుండా ఉండాలంటే 13-0-45 2 కేజీలు ఒక ఎకరానికి చొప్పున స్ప్రే చేయాలి. ఈ ముసురు వాతావరణంలో కాయ మచ్చ తెగులు సోకే అవకాశం ఉంది. కాబట్టి వెంటనే క్లోరోథలోనిల్ (కవచ్) 250 గ్రాములు ఒక ఎకరానికి లేదా కాబ్రియోటాప్ 600 గ్రాములు ఒక ఎకరానికి లేదా ఏంట్రకాల్ 500 గ్రాములు ఎకరానికి చొప్పున స్ప్రే చేసి తెగులు నివారించుకోవాచు అని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉద్యాన శాఖ అధికారి పి.ఆదిరెడ్డి ,వ్యవసాయ విస్తరణ అధికారి డి. ధనేశ్వర నాయక్ ఆయా గ్రామ సిబ్బంది కే.రమేష్ బాబు,యం. అంజి నాయక్ ,రైతులు ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

అగ్ని న్యూస్,కంభం (డిసెంబర్ 04):

బెస్తవారిపేట లోని యశ్వంత్ జూనియర్ కళాశాల, ఆల్ఫా, బాయ్స్ హైస్కూల్ లో మంగళవారం సీఐ మల్లికార్జున, ఎస్సై రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినీలకు బాల్య వివాహాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అనే అంశాలపై వివరించి అప్రమత్తం చేశారు. మత్తు పదార్థాలకు బానిస కాకుండా బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. మీ తల్లిదండ్రులకు మేము ఇచ్చిన సూచనలు,సలహాలు వివరించి వారు సైబర్ నేరాల బారిన పడకుండా చూడాలని సీఐ మల్లికార్జున, ఎస్సై రవీంద్రారెడ్డి విద్యార్థులకు తెలిపారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## నాయుడుపల్లి, పెద్ద యాచవరంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 04):

మండలం లోని నాయుడుపల్లి, పెద్ద యాచవరం గ్రామాలలో బుధవారం ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఆముదం పంటను పరిశీలించి సస్య రక్షణ చర్యల గురించి రైతులకు వివరించడం జరిగింది. కంది, అలసంద, పంటల యందు మారుకా మచ్చలపురుగును గమనించి ఉధృతిని బట్టి నివారణకు ఒక ఎకరానికి క్లోరో పైరిపాస్ 50 ఈ సి 300 మి లీలేదా ఇమామేక్టిన్ బెంజోయేట్ 100 గ్రామ్స్ లేదా ఫ్లూబెండామైడ్, 50 మి లీ లేదా ఇండోగ్జాకార్బ్ 150 మి లీ ను వేప నూనె 300 మి లీ లతో కలిపి పిచికారీ చేసుకోవడం ద్వారా వాటి ఉధృతి తగ్గుతుందని తెలిపారు. తదుపరి నాయుడుపల్లి, పెద్ద యాచవరం గ్రామాల యందు గ్రామ సభలు నిర్వహించి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా ప్రస్తుతం రబీ సీజన్ యందు సాగు చేసిన మినుము, శనగ, జొన్న, మొక్కజొన్న, వరి, మిరప పంటలకు రైతంలు బీమా చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీ.ఏ.యస్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పశుగణన సర్వే జరుగుంతుదని, కావున పశువులు ఉన్న ప్రతీ ఒక్కరూ పశుగణన చేపించుకోవలని తెలిపారు. రైతుసేవా కేంద్రం లోని ఏ.హెచ్.ఏ ల ద్వారా 4నుంచి 8నెలల ఆడ దూడలకు బ్రూసెల్లోసిస్ టీకా వేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయుడుపల్లి, పెద్ద యాచవరం గ్రామాల రైతుసేవా కేంద్రం సిబ్బంది పావనేశ్వరి, రైతులుపాల్గొన్నారు.

## తహసీల్దార్ ను సత్కరించిన ఏపీ ఎన్జీవో, సంఘం నాయకులు



అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 04):

మార్కాపురం తహశీల్దార్ కె చిరంజీవిని, ఏపీఎన్జీవో అసోసియేషన్ సంఘం, ఏపీ ట్రెజరీ అసోసియేషన్ సంఘం ఇతర ఉద్యోగులు వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మార్కాపురం జేఏసీ చైర్మన్ డాక్టర్ బి.వి శ్రీనివాస్ శాస్త్రి, సహాయ ఖజానాధికారి కెనడీ లు మాట్లాడుతూ ఉత్తమ ఉద్యోగి అవార్డు ప్రథమంగా మార్కాపురం మండల తహసిల్దార్ చిరంజీవి, మార్కాపురం సబ్ కలెక్టర్ చేతుల మీదుగా ఇవ్వడం ఈ మండలానికి గర్వకారణంగా ఉందని అన్నారు.ఉద్యోగులందరూ సంతోషంగా ఉన్నారని, రెవెన్యూ సేవలను ప్రజలకు అందించడంలో మార్కాపురం తహసిల్దార్ ఎల్లవేళలా ముందుంటున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సంఘం కార్యదర్శి శ్రీనివాస్, రెవెన్యూ అధికారులు శ్రీనివాస్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:



## రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

అగ్ని న్యూస్,తర్లుపాడు (డిసెంబర్ 04):

రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం రాష్టం లో డిసెంబర్ 6 నుండి రెవిన్యూ సదస్సు నిర్వహించాలని ఆదేశాలు జారి చేయగా జిల్లా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఉత్తర్వుల మేరకు తర్లుపాడు తహసీల్దార్ యు. విజయ భాస్కర్, తర్లుపాడు మండలం లో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 6న కేతగుడిపి ఉదయం 9గంటల నుండి 1గంట వరకు, బుడ్డపల్లి గ్రామం లో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు, 7న చెన్నారెడ్డి పల్లి గ్రామం లో గ్రామ సచివాలయం వద్ద ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అలాగే 9 న తాడివారిపల్లి గ్రామ సచివాలయం లో,10 న మంగళకుంట పంచాయితీ కార్యాలయం లో కొత్తూరు, నాతనం పల్లి గ్రామం ప్రజలకు ఉదయం 9 నుండి 5 వరకు, 11 న నాగేళ్లముడుపు పంచాయితీ సచివాలయం లో, 12 న గొల్లపల్లి గ్రామం లో ఎంపీపీ స్కూల్ లో,13 న మీర్జపేట గ్రామ సచివాలయం లో,16న రోలుగుంపాడు గ్రామంలో రామాలయం వద్ద, 17న రాగసముద్రం గ్రామం లో పంచాయతీ కార్యాలయం వద్ద, 18 న కలుజువ్వాళపాడు సచివాలయం వద్ద, 19 న మేకలవారి పల్లి గ్రామం లో రామాలయం వద్ద నిర్వహించ నున్నట్లు తెలిపారు. 20వ తేదీ లక్ష్మక్క పల్లి, గండ్లోపల్లి గ్రామ ప్రజలకు లక్ష్మక్క పల్లి గ్రామ రామాలయం వద్ద, 21 న జంగరెడ్డి పల్లి గ్రామం లో ఎంపీపీ స్కూల్ వద్ద,23న ఓబయిపల్లి గ్రామం లో రామాలయం వద్ద, 24న కొండారెడ్డిపల్లి గ్రామంలో పంచాయితీ కార్యాలయం వద్ద, 26 న జంగంరెడ్డి పల్లి గ్రామం లో పంచాయతీ కార్యాలయం వద్ద, 27న తుమ్మలచెరువు గ్రామం లో సచివాలయం వద్ద, 28 న కారుమానుపల్లి గ్రామం లో ఎంపీపీ స్కూల్ వద్ద,30న పత్తెపురం గ్రామం లో ఎంపీపీ స్కూల్ వద్ద, 31న సీతానాగులవరం గ్రామం లో సచివాలయం వద్ద, జనవరి 2వ తేదీన సూరెపల్లి గ్రామం లో పంచాయతీ కార్యాలయం వద్ద 3 న గోరుగుంతలపాడు గ్రామం లో రామాలయం వద్ద, 4 న గానుగపెంట గ్రామం లో సచివాలయం వద్ద,6న పోతలపాడు గ్రామం లో సచివాలయం వద్ద,7న కందల్లపల్లి గ్రామం లో రామాలయం వద్ద, 8న తర్లుపాడు గ్రామం లో చావిడి వద్ద నిర్వహించడం జరుగుతుందనిఈ రెవిన్యూ సదస్సును ప్రజలు, రైతులు,అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## మంత్రి లోకేష్ తో నియోజకవర్గ సమస్యలు ప్రస్తావించిన ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 04):

మంత్రి నారా లోకేష్ ను, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి బుధవారం మంగళగిరిలో కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకెళ్ళారు.ప్రాధాన్యత క్రమం లో తప్పకుండా సమస్యలు పరిష్కారం చేస్తానని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు అని ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి తెలిపారు.

## పాదయాత్ర చేస్తూ శబరిమల కు బయలుదేరిన అయ్యప్ప కి చిరు సత్కారం



అగ్ని న్యూస్, తర్లుపాడు (డిసెంబర్ 04):

మార్కాపురం పట్టణానికి చెందిన యం. నారాయణ స్వామి, అయ్యప్ప దీక్ష చేపట్టి 108 రోజులు పూర్తి చేసుకొని, బుధవారం ఇరుముడి కట్టుకొని శబరిమల కు పాదయాత్ర చేస్తూ బయలు దేరాడు. ఇరుముడిని అయ్యప్ప స్వామి కి చెల్లించుటకై బయలు దేరి తర్లుపాడు గ్రామానికి సాయంత్రం చేరుకున్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప దీక్ష తీసుకుని పాదయాత్ర చేపట్టిన నారాయణ స్వామిని, దొండేటి గురవారెడ్డి, వెన్నా రాజా రామ్ రెడ్డి, అయ్యప్ప దీక్షాపరులు శాలువతో, పూల మాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో బళ్లాని కృష్ణ,కుందురు అంజిరెడ్డి, చేతుల మాలకొండయ్య పాల్గొన్నారు.

## బస్టాండ్ ఆవరణలో సిమెంట్ బల్లలు ఏర్పాటు



అగ్ని న్యూస్, మార్కాపురం (డిసెంబర్ 04):

పట్టణానికి చెందిన ఎస్.సి. వి. కె నిలయం, రీడింగ్ రూమ్ వెల్ఫేర్ సొసైటీ సంస్థ తరపున సిమెంట్ బల్లలు ఏర్పాటు చేశారు. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణ లో నాలుగు బల్లలు, దోర్నాల బస్టాండ్ లో మూడు బల్లలు అందచేశారు. ఆర్టీసీ డీ ఎం నరసింహులు బల్లలు ఏర్పాటు చేసిన కమిటీ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. బల్లలు అందించిన వారిలో నిలయం అధ్యక్షులు డాక్టర్ బాల సుబ్బారావు, కార్యదర్శి గుంటక సుబ్బారెడ్డి,ఉపాధ్యక్షులు శాసనాల వీరబ్రహ్మం , కోశాధికారి ప్రగళ్లపాటి మల్లికార్జున రావు, జాయింట్ సెక్రటరీ మసాని మోహన్ రెడ్డి,గుంటక వెంకటరెడ్డి,ఆర్ కె జి నరసింహం, వెన్న వెంకట రెడ్డి ,మద్దాల లక్ష్మి వెంకట నాగ కృష్ణ రావు, యక్కలి రమేష్ ,పఠాన్ హుస్సేన్ ఖాన్, మొగుళ్లరి మల్లికార్జున రావు,రెడ్డి సంఘం అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి, సూరే వెంకటేశ్వర్లు, రామడుగు శ్రీనివాస మూర్తి, ఆర్.టీ.సి. తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తర ద్వారం.. చెత్త చెదారం...!



అగ్ని న్యూస్, మార్కాపురం

(డిసెంబర్ 04): పశ్చిమ ప్రాంతానికి అందులో మార్కాపురానికి ఆరాధ్యదైవం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి. ఆయన ఆలయం ఉత్తర ద్వారం వద్ద పరిస్థితులు ఎంత అద్వాన్నంగా ఉన్నాయో చూడండి. ఇంత అధ్వానంగా ఉంటే మున్సిపాలిటీ వాళ్ళు కాని, దేవాదాయ శాఖ అధికారులు కానీ ఏం చేస్తున్నారో?. ఉత్తర ద్వారం అంటే దోర్నాల బస్టాండు కు కూత వేటు దూరం.ఇక్కడే పారిశుధ్యం ఇంత అధ్వాన్నంగా ఉంటే,ఇక శివారు ప్రాంతాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో?.

## బంగ్లాదేశ్ హిందువుల పై దాడులు అరికట్టాలి



### - హిందూ సంఘాల నిరసన ర్యాలీ

(అగ్ని ప్రతినిధి, ఒంగోలు)

బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులను నివసిస్తూ బుధవారం ఒంగోలు పట్టణంలో హిందూ సంఘాలు భారీ ర్యాలీ నిర్వహించాయి. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించాయి. పట్టణం లోని చెన్నకేశవ స్వామి దేవస్థానం నుండి విశ్వహిందూ పరిషత్తు, ఆర్ఎస్ఎస్ ,బిజెపి కి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. పలువురు స్వామీజీలు, హిందూ సంఘాల నాయకులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బంగ్లాదేశ్లో హిందువులను నిర్ధాక్షిణ్యంగా కొట్టడం, ఆస్తులను ధ్వంసం చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బంగ్లాదేశ్ వైఖరిపై వెంటనే స్పందించి తగువిధంగా బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీహెచ్పీ నాయకులు సోమ సుబ్బారావు, బిజెపి నాయకులు శివారెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



తక్కువ పెట్టుబడి.
ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...

V GROW DEVELOPERS

# సిరి క్షేత్రం

ఎర్ర చందనం వ్యవసాయ భూములు

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపెనీ

60 ఎకరాల విస్తీర్ణంలో

కేవలం 746/- కే గజం



## సిరి క్షేత్రం

లో పెట్టుబడి తో..

## మీ పిల్లల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయండి



మరింత సమాచారం కొరకు సంప్రదించండి

**+91 9111 822 822**

కంపెనీ డైరెక్టర్స్
మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)